RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 318


బుధవారం
నవంబర్ 26, 2025

పేజీలు : 6
వెల : రూ.3-00



**మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి**

3లో..




# మోగిన 'స్థానిక' నగారా




- 3 విడతల్లో లోకల్ పోల్స్
- వచ్చే నెల 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

పల్లెల్లో ఎన్నికల పండుగకు నగారా మోగింది. ఇగ ఎలక్షన్స్ జాతర గ్రామాల్లో మొదలైనట్లే.. తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు మొత్తం 3 విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు ఎస్ఈసీ చెప్పారు.

**- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు..**

పంచాయతీ ఎన్నికలను డిసెంబర్ 11, 14, 17వ తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లుగా రాణి కుముదిని వివరించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో మంగళవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని రాణి కుముదిని స్పష్టం చేశారు.

**- ఈ నెల 27 నుంచి నామినేషన్ల స్వీకరణ**

నవంబర్ 27వ తేదీ నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నట్లుగా ఎన్నికల కమిషన్ తెలిపింది. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనుండగా మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్‌ను నిర్వహించనున్నట్లుగా ఎస్ఈసీ తెలిపింది. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ జరగనుంది.

## స్వచ్ఛమైన హైదరాబాద్ లక్ష్యం: భట్టి విక్రమార్క




**వేద న్యూస్, హైదరాబాద్:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పారిశ్రామిక భూముల కన్వర్షన్లు ఎలాంటి పాలసీ లేకుండా, క్యాబినెట్ అనుమతి తీసుకోకుండా కొద్దిమంది వ్యక్తుల కోసమే జరిగాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ల వివరాలను త్వరలోనే ప్రజలకు పూర్తిగా వెల్లడిస్తామని ఆయన తెలిపారు. కొత్తగా తీసుకువచ్చిన పారదర్శక పారిశ్రామిక భూకాన్వర్షన్ పాలసీ ప్రజల ప్రయోజనాల కోసం మాత్రమే రూపొందించబడిందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చడం, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం, పరిశ్రమలను సక్రమంగా పునర్వ్యవస్థీకరించడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఉన్నతాధికారులు, భాగస్వాములు, మంత్రివర్గ చర్చల అనంతరమే ఈ పాలసీ అమలులోకి వచ్చిందని వివరించారు. 80 ఫీట్ల రోడ్లకు అనుసంధానమై ఉన్న పారిశ్రామిక భూములను 50% ఆధారంగా పారదర్శకంగా కన్వర్ట్ చేసుకునే అవకాశం కల్పించామని, ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పన్నులు పెంచాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని, ఆదాయం సమకూర్చుకోవడం ప్రభుత్వ బాధ్యతేనని స్పష్టం చేశారు. నాచారం, మౌలాలి, ఉప్పల్, జీడిమెట్ల, బాలనగర్, కూకట్‌పల్లి వంటి పరిశ్రమలు ఒకప్పుడు నగర పరిధి వెలుపల ఉన్నా, హైదరాబాద్ విస్తరణతో ఇవి నివాస ప్రాంతాల మధ్యకు వచ్చాయని భట్టి గుర్తుచేశారు. కాలుష్య సమస్యలు పెరగకుండా పరిశ్రమలను వెలుపలికి తరలించే అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు. ఢిల్లీలో ఏర్పడిన కాలుష్య పరిస్థితి హైదరాబాద్‌లో రాకుండా ముందస్తు చర్యలతో సమగ్ర పారిశ్రామిక భూకాన్వర్షన్ పాలసీని తీసుకువచ్చామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.



## మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం

- మంత్రి పొన్నం ప్రభాకర్

**వేద న్యూస్, హైదరాబాద్ :**

మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున వడ్డీ రహిత రుణాల పంపిణీ చేపట్టింది. హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన ఏడు మండలాల్లోని స్వయం సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తూ మొత్తం రూ.304 కోట్ల రూపాయల రుణాలు విడుదల చేసినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్‌లోని ఏడు మండలాల్లో మొత్తం 5,329 మహిళా సంఘాలకు రూ.5 కోట్లు 66 లక్షలు 16

మిగతా 3వ పేజీలో..

## డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు

3లో..

మహిళల ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా చర్యలు

## రేవంత్‌పై కేటీఆర్ విమర్శల వర్షం




**వేద న్యూస్, హైదరాబాద్:**

తెలంగాణ ప్రభుత్వ హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రమైన విమర్శలు చేశారు. 9,292 ఎకరాలను ధారాదత్తం చేసేందుకు తీసుకొచ్చిన హిల్ట్ పాలసీ ప్రజల భవిష్యాన్ని తాకట్టు పెట్టే పథకమని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఈ పాలసీ ద్వారా "ఒక్క దెబ్బతో

మిగతా 3వ పేజీలో..

# అయోధ్యలో ధర్మ ధ్వజారోహణ

- కోట్లాది భక్తుల కల సాకారం
- శ్రీరామ జన్మభూమిలో చారిత్రాత్మక ఘడియ
- ప్రభు శ్రీరామ సూత్రాలే దేశానికి మార్గదర్శకం
- చరిత్ర సృష్టించబడింది: ప్రధాని మోదీ స్పందన



**వేద న్యూస్, డెస్క్:**

శ్రీరామ జన్మభూమి మందిరంలో ధర్మ ధ్వజారోహణ ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ దృశ్యాన్ని దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఎంతోకాలంగా ఎదురుచూసిన క్షణమని, "చరిత్ర ఈరోజే అయోధ్యలో కొత్త రూపంలో నిలిచింది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆలయ గోపురాలపై ఎగసిన ధర్మ ధ్వజం దేశంలోని ప్రతి ఇంటిలో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపినట్టు కనిపించింది. వేద మంత్రాలు, గర్జించిన శంఖధ్వనులు, మందిర ప్రాంగణంలో వేలాది మంది భక్తుల హర్షాతిరేకం ఇవన్నీ కలిసి అయోధ్యను మరోసారి సంస్కృతిల యుగప్రవాహంలో నిలిపాయి. రామాలయ నిర్మాణం పూర్తికి చేరువ కావడంతో ఈ వేడుక ప్రాముఖ్యత మరింత పెరిగింది. దేశం నలుమూలల భక్తులు మాత్రమే కాదు, ప్రపంచంలోని అనేక దేశాల్లోని భారతీయులు కూడా ఈ ఉత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ఆరాధనగా వీక్షించారు. ఉత్సవం అనంతరం ప్రధాని మోదీ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "ప్రభు శ్రీరామ చూపిన ధర్మమార్గం దేశాన్ని సత్యం-న్యాయం-త్యాగం వైపు నడిపిస్తూనే ఉంది. ఈ చారిత్రక ధ్వజారోహణ



మనందరినీ మరింత బాధ్యతతో ముందుకు నడిపిస్తుంది" అని పేర్కొన్నారు. అయోధ్యలో జరిగిన ఈ ఘట్టం భారతీయ సంస్కృతికి శాశ్వత స్ఫూర్తి కేంద్రంగా నిలుస్తుందని ఆయన అన్నారు. అయోధ్యలో జరిగిన ధర్మ ధ్వజారోహణ వేడుక దేశానికి కొత్త ఆధ్యాత్మిక దిక్సూచి చూపిందని భక్తులు భావిస్తున్నారు. రాబోయే తరాలకు శ్రీరామ మందిరం భక్తి, ధర్మం, సాంస్కృతిక ఐక్యతకు నిలువెత్తు చిహ్నంగా నిలుస్తుందనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

వేద న్యూస్

బుధవారం, నవంబర్ 26, 2025

# మహిళలు పురుషులతో సమానంగా గౌరవింపబడాలి

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండలం లోని ప్రగతి సింగారం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధి షేక్ గౌస్ ఆధ్వర్యంలో గ్రామ మహిళలతో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతినిధి షేక్ గౌస్ మాట్లాడుతూ నేటి సమాజంలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్యాపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని గృహహింస లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని వారు మాట్లాడారు.మహిళలకు రక్షణ లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వీటన్నిటిని అరికట్టే ప్రయత్నంలో భాగంగా 1999 డిసెంబర్ 17వ ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానం చేసి నవంబర్ 25న అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినాన్ని స్త్రీల హక్కుల పరిరక్షణకై ప్రపంచవ్యాప్తంగా నిర్వహించారు. మహిళలు పురుషులతో సమానంగా గౌరవింపబడాలని స్త్రీల అభ్యున్నతికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ,మేధావులు మహిళల పక్షాన నిలువాలని వారు అన్నారు. అలాగే గ్రామ పెద్దలు బోనపల్లి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ గౌరవింప బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అయన అన్నారు. ప్రజ్వల్ సంస్థ మహిళల స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మహిళలు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించు కోవాలని



మహిళలు ఆర్థికంగా నీలదొక్కుకోవాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ఇంచార్జి మేనేజర్ పి భానుమతి , వైద్యుల ఆదిరెడ్డి ,సుధాకర్ రెడ్డి , చిలువేరు మల్లేశం , మోరే రాజయ్య , మోరే శ్రీను , కోసరి కట్టయ్య, సందీప్ రెడ్డి, జెండర్ కమిటీ అధ్యక్షులు తాళ్ల తిరుపతి , గ్రామ మహిళలు బోయిని రమ్య ,తాళ్ల పావని ,మోరే పావని, తాళ్ల రాజేశ్వరి, మోరె రజిత ,చిలుకల మమత ,పెద్దిరెడ్డి మంజుల, ఉమ ,మాదారం సరోజన, లోకలబొయిన శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గంగుల లలెందర్ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అంత్యక్రియల కొరకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. మంగళవారం రుద్రూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గాండ్ల మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. అనంతరం రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ప్రభుత్వ హాస్టల్లో దుప్పట్లు పంపిణీ



**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామంలో ని బీసీ హాస్టల్ లో మండల కేంద్రం లో ని ఎస్సీ హాస్టళ్లలో పేద విద్యార్థిని, విద్యార్థులు చలికి పడుతున్న ఇబ్బందులకు చలించిన మాజీ మంత్రి ప్రస్తుత సిరిసిల్లా శాసన సభ్యులు కేటీ ఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ఈ రోజు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నేతలతో దుప్పట్ల పంపిణి చేసినారు.అనంతరం రసమయి మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు దుప్పట్లు ప్లేట్ గ్లాసులు అందించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి కాలయాపన చేస్తుందని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు చన్నీళ్ల స్నానాలతో వణుకుతున్నారని,పలు హాస్టళ్లలో నేలపైనే పడుకుంటున్నారని అన్నారు. విద్యార్థులు నేలపైన పడుకోవడం వలన పాముకాటు గురవుతున్నారని అన్నారు. స్థానిక శాసన సభ్యులు మానకొండూర్ మానకొండూర్ నియోజకవర్గం లోని అన్ని హాస్టల్లను సందర్శించి విద్యార్థిని విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వివిధ కుటుంబాలను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బిఆర్ఎస్ పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు.పల్లె నరసింహారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 4 లేబర్ చట్టాలను వెనక్కి తీసుకోవాలి

**వేద న్యూస్, శాయంపేట:**

కార్మికులకు దెబ్బ తీసే నాలుగు లేబర్ చట్టాలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్. ఈ సందర్భంగా మారపెల్లి రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు కూడా కార్మికులకు నా నా విధాలుగా కష్టాలు ఎదురైవుతూనే ఉన్నాయి వారు తెలిపారు.బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడుల ను తీసుకొచ్చి పెద్ద పెద్ద కంపెనీలలో పని చేస్తున్న కార్మికులు గతంలో ఎనిమిది గంటలు మాత్రమే పనిచేసేది. ఇవ్వాళా ఈ చట్టాల ద్వారా పన్నెండు గంటలు చేయాలి. యాజమాన్యానికి నచ్చితే పని చేయించుకుంటారు, నచ్చకపోతే వారిని తీసేస్తారు. యాజమాన్యానికి స్వేచ్ఛను కలిగించిన నరేంద్రమోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను (వేతనాల చెల్లింపు చట్టం-1936,కనీసవేతనాల చట్టం -1948, బోనస్



చెల్లింపు చట్టం -1965,సమాన వేతన హక్కుల చట్టం -1976)వెంటనే వెనక్కి తీసుకోకపోతే కేంద్రప్రభుత్వానికి బుద్ధి వచ్చే విధంగా ఉద్యమాలు చేస్తామని ఐఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్ డిమాం డ్ చేశారు.

# రైతు వేదికలో రైతు నేస్తం

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక రైతు వేదిక లో రైతునేస్తం, కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయాధికారి ప్రణీత, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రవళి, జెడ్అర్ఈసి సభ్యులు పులి లక్ష్మి పతి, రైతులు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ముసాయిదా విత్తన బిల్లు 2025 పై అవగాహన రైతుల అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరిగింది. తదుపరి జిల్లా వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం, వల్ల అనేక ప్రమాదాలు సంభవించడమే కాకుండా ఆస్తి, ప్రాణ, నష్టంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని,వరి కొయ్యకాలకు నిప్పుపెడితే భూమి, సారాన్ని కోల్పోవడంతో పాటు దిగుబడి తగ్గుతుందని అలాగే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది, పొలాన్ని కలియ దున్నితేనే పంటకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. వరి, కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల గాలి, నేల, కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర, పురుగులు మరణిస్తాయి. వరి, కొయ్యలను పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. దున్నే ముందు తప్పనిసరిగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి




మొక్కలు, తొందరగా కుళ్లిపోతాయి. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడం, తో దిగుబడి పెరుగుతుంది. తద్వారా రసాయన ఎరువుల వాడ కాన్ని తగ్గించవచ్చునని రైతులకు సూచించడం జరిగింది. వరికొయ్యలను (కొయ్య కాలు) కాల్చడం, ద్వారా విపరీతమైన వేడితో భూమి, సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్, లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. దిగుబడి పోతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బ తింటాయని తెలిపారు.

# పెరుగుతున్న యూపీఐ మోసాలు..!

## - తెలంగాణ పోలీస్ కీలక హెచ్చరికలు

**వేద న్యూస్, హైదరాబాద్ :**

డిజిటల్ లావాదేవీల వినియోగం పెరిగిన నేపథ్యంలో యూపీఐ మోసాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని తెలంగాణ పోలీస్ హెచ్చరించింది. గుర్తు తెలియని కంటాక్టులకు డబ్బు పంపే ముందు వారి యూపీఐ ఐడిని ఒకసారి కచ్చితంగా చెక్ చేయాలని సూచించింది. చిన్న పొరపాటు పెద్ద ఆర్థిక నష్టానికి దారితీయవచ్చని అధికారులు స్పష్టం చేశారు. యూపీఐ పిన్ వంటి వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని పోలీసులు హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు పంపించే లింకులు, మెసేజ్‌లు, క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోతున్న కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. బ్యాంక్ లావాదేవీలను తరచూ తనిఖీ చేయడం వలన మోసాలను ముందుగానే గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. అవాంఛిత లావాదేవీలు గమనించిన వెంటనే యూజర్లు వెంటనే అప్రమత్తం కావాలని, ముఖ్యంగా సైలెంట్ గా వెళ్లే ఆటో డెబిట్‌లను గమనించాల్సిన అవసరం ఉందని పోలీసులు సూచించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు, మెసేజ్‌లు, నోట




ఫికేషన్‌లను సక్రమంగా చూడడం చాలా అవసరమన్నారు. యూపీఐ మోసాలకు గురైన వెంటనే 1930కు కాల్ చేయాలని టెలంగానా పోలీస్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. వేగంగా ఇచ్చే సమాచారమే నష్టాన్ని తగ్గించగలదని అధికా రులు తెలిపారు. డిజిటల్ చెల్లింపులను సుర క్షితంగా ఉపయోగించేందుకు ప్రజలు క్రమం తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు.

# మూడు కొత్త జిల్లాలకు సీఎం చంద్రబాబు ఆమోదం

**వేద న్యూస్, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యం, ప్రజా సేవల అందుబాటును మెరుగుపరిచే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలను ఏర్పాటు చేయడానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇందుకోసం మంత్రుల కమిటీ సమర్పించిన నివేదికను రెండు రోజుల పాటు సమీక్షించిన సీఎం, కొన్ని మార్పులతో ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దీంతో మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరగనుంది. కొత్త జిల్లాలుగా మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలను ప్రభుత్వం ప్రకటించింది. పోలవరం జిల్లాకు రంపచోడవరం కేంద్రంగా నిర్ణయించారు. ఈ కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయని అధికారులు భావిస్తున్నారు. తీర ప్రాంతం, రాయలసీమ, కొండ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది. జిల్లాలతో పాటు రెవెన్యూ వ్యవస్థలో కూడా ముఖ్యమైన మార్పులు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ కొత్త డివిజను - నక్కపల్లి (అనకాపల్లి జిల్లా), అద్దంకి (ప్రకాశం జిల్లా), పీలేరు (మదనపల్లె జిల్లా), బనగానపల్లె (నంద్యాల జిల్లా), మడకశిర (సత్యసాయి జిల్లా) ఎర్పాటుకానున్నాయి. అదనం గా, కర్నూలు జిల్లాలో ఆదోని మండలాన్ని విభజించి పెద్దహరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు కూడా అనుమతి ఇచ్చారు. ప్రజల నుంచి



వచ్చిన అభ్యర్థనలు, భౌగోళిక పరి స్థితులు, పరిపాలనా అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయాలను మంత్రుల కమిటీ సిఫార్సు చేసినట్టు అధికారులు తెలిపారు. త్వరలో నే కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన అది , కారిక ప్రక్రియను ప్రారంభించనున్నట్లు సమాచారం.

# నూతన లేబర్ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలి

**వేద న్యూస్, కాసిపేట :**

నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల జె ఏ సి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాసిపేట 1 ఇంక్లైంన్ పై నల్ల బ్యాడ్జీ లు దరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించే కొత్త




కోడ్ల ను అంగీకరించబోమని స్పష్టం చేశారు. పాత 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని కోరారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని విమర్శించారు.కార్మిక హక్కులను హరించే చట్టాలను తీసుకువచ్చిన బి.జె.పి కి గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ చట్టాలకు నిరసనగా 26 న నల్ల జెండాల తో జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్, పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మీ నారాయణ, ఐఎన్టియుసి మందమర్రి, ఏరియా ఉపాధ్యక్షులు దేవి, భూమయ్య, సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బన్న లక్ష్మన్ దాస్, సిఐటి యు సెంట్రల్ కమిటీ సెక్రెటరీ అల్లి రాజేందర్, టిబిజికెఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బెల్లం అశోక్, నాయకులు అర్ధమల్ల రాజేందర్,సోగాల కన్నయ్య, ఈదునూరి బాపు బాణోత్, తిరుపతి, శ్రీకాంత్, రాజేశం, అశోక్, రంజిత్, సందీప్, శ్రీధర్, అబ్దుల్, రమేష్, శ్రీనివాస్, సతీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# మీడియా ఇంచార్జ్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా అవినాష్

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ వరంగల్ జిల్లా మీడియా ఇంచార్జ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వరంగల్ తూర్పు నియోజకవర్గం కరీమాబాద్ ప్రాంతానికి చెందిన నాగపురి అవినాష్ నియమితులయ్యారు. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, ఆవునూరి కుమారస్వామి మంగళవారం అవినాష్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ పరంగా చేపడుతున్న కార్యక్రమాలలో అవినాష్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఇట్టి నియామకం చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నాగపురి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం



వేల రూపాయల వడ్డీ రహిత రుణాలు అందించినట్లు వివరించారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో వేలాది మహిళలు పాల్గొన్నారు. మహిళల ఆర్థిక స్థిరత్వం పెంచేందుకు ప్రభుత్వ పథకాలు మరింత ఉపయోగకరంగా రూపొందించబడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మండలాల వారీగా రుణాల పంపిణీ వివరాలు ప్రకటించారు. హుస్నాబాద్ మండలంలోని 445 సంఘాలకు రూ.46 లక్షలు, అక్కన్నపేటలోని 754 సంఘాలకు రూ.85 లక్షలు, కోహెడ మండలంలోని 964 సంఘాలకు రూ.1 కోటి 18 లక్షలు అందజేశారు. చిగురుమామిడి మండలంలోని 821 సంఘాలకు రూ.86 లక్షలు, సైదాపూర్ మండలంలోని 703 సంఘాలకు రూ.86 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని 775 సంఘాలకు రూ.74.42 లక్షలు, భీమదేవరపల్లి మండలంలోని 867 సంఘాలకు రూ.85 లక్షలు 16 వేల రూపాయల చెక్కులు అందజేశారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

# రేవంత్‌పై కేటీఆర్ విమర్శల వర్షం

అదానీ, అంబానీలను కూడా క్రాస్ చేయాలని చూస్తున్నాడు” అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులు, సామాన్య ప్రజల భవిష్యత్తుపై ప్రభావం పడే నిర్ణయాలను ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకుంటోందని ఆయన మండిపడ్డారు. గత 50%-%60 ఏళ్లుగా 21 పారిశ్రామిక వాడలు సంప్రదాయంగా హైదరాబాద్ పరిధిలో ఏర్పడ్డాయని, ప్రజల నుంచి తీసుకున్న భూములను పరిశ్రమలకు అందించడమే లక్ష్యమై ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడు అదే భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు నిర్మించేందుకు ఉపయోగించుకోవాలని అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం కాలంలో వచ్చిన రెగ్యులరైజేషన్ అభ్యర్థనలపైనా పరిశ్రమలే ఉండాలని, కాలుష్య రహిత రంగాలు మాత్రమే అనుమతించాలని స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేశామని చెప్పారు. అందుకే గ్రిడ్ విధానాన్ని తీసుకొచ్చామని వివరించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా ప్రయోజనాల కోసం మొత్తం భూములను ధారాదత్తం చేయాలని చూస్తోందని కేటీఆర్ ఆరోపించారు. హిల్ట్ పాలసీ క్రింద లక్షన్నర రూపాయల విలువ గల స్థలాలను 10 వేల రూపాయల చెల్లింపుతోనే ఇచ్చే విధానం అవినీతి పథకానికి నిదర్శనమని ఆయన అన్నారు. రేవంత్ అనుయాయులు, బంధువులు ఇప్పటికే ఆ భూములపై ఒప్పందాలు చేసుకున్నట్లు తన వద్ద సమాచారం ఉందని చెప్పారు. పారిశ్రామిక వాడల విలువైన భూములను అమ్మేసి నాలుగు%-%ఐదు లక్షల కోట్ల భారీ కుంభకోణానికి పునాది వేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. “మరి ఈ ఆస్తులు రేవంత్ మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని సంపదలు అవుతాయి” అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ వనరులను కాపాడుకోవడం విద్యార్థుల బాధ్యత కూడా అని కేటీఆర్ పిలుపునిచ్చారు. విద్య, ఉపాధి, ఒప్పందాలు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినా అమలు చేయలేదని అన్నారు. ముస్లింలకు బడ్జెట్‌లో నాలుగు వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి, వాటిని అమలు చేయకుండా మోసం చేశారని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన బీసీ హామీలుగూడా నెరవేర్చలేదని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచడానికి కోర్టు అడ్డుపడినా, మిగిలిన హామీలను ఎవరు అడ్డుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణను బీఆర్ఎస్ ఎంత ప్రేమతో కాపాడిందో ఏ పార్టీ చేయలేదని, ఇప్పుడు అదే తెలంగాణను రేవంత్ ప్రభుత్వం అరాచకాలతో దెబ్బతీస్తోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. విద్యార్థులు కాంగ్రెస్ పాలనపై రణభేరి మోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు



**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి కార్యక్రమం నిర్వహణ**

**మహిళల ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా చర్యలు**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్**

**వేద న్యూస్ డెస్క్:**

కామారెడ్డి జిల్లాలోని బిక్నూర్‌లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళలతో మాట్లాడి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందని నాయకులు పేర్కొన్నారు. కుటుంబ అభ్యున్నతి, ఆర్థిక బలపాటు కోసం మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఈ కార్యక్రమాలు మహిళల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తాయని వారు అన్నారు. బిక్నూర్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. పాల్గొన్న నాయకులు తరువాత డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మహిళల స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాల అభివృద్ధికి ఈ రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వారు వివరించారు. వడ్డీలేని రుణాలు అందించడం వల్ల మహిళలు అప్పుల బారిన పడకుండా తమ వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లగలరని నాయకులు పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, ఆత్మసమృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు రాష్ట్రవ్యాప్తంగా మేల్కొలుపు తెచ్చే విధంగా ఉన్నాయని నేతలు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ మహిళలు ఆర్థికంగా మరింత బలపడతారని, సమాజంలో వారి స్థానం మరింత బలపడుతుందని తెలిపారు.

# అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవ సదస్సు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**




వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఆంధ్ర బాలిక పాఠశాలలోని ఎనిమిది తొమ్మిది పదో తరగతి పిల్లలకు ట్రస్ట్ చే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాణి ప్రియదర్శిని అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారతి కూరాకుల మాట్లాడుతూ నేటి చిన్నపిల్లలే రేపటి మహిళలు శారీరకంగా మానసికంగా విజ్ఞాన పరంగా అభివృద్ధి చెందు ధైర్యంగా నిలవాలని అన్నారు. మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్. ఏ రాజేంద్రప్రసాద్ మాట్లాడు తూ పిల్లలు మిమ్మల్ని హింసించిన మీరు చట్టబద్ధతగా 181 నెంబర్ కు తెలియజేసి మీ నుంచి మీరు రక్షణ పొందవచ్చు అన్నారు. ఇంట్లో తల్లి దండ్రులు ఏ విధమైన ఘర్షణ దారితీసిన కూడా సామరస్యంగా వారిని సానుకూల పరిచవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అలాగే కాబోయే మీరు దంపతులు కూడా ఈ మధ్యన సామరస్యంగా ఉండేది ఉంటే ఏ విధమైన ఉండేది ఉంటే ఏ విధమైన కలహాలుఅసఖ్యత మీ మధ్య ఉండదని తెలిపారు. మీరు ఇతరులకు మార్గదర్శకులు కావాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు. ప్రధాన ఉపాధ్యాయులు వాణి ప్రియదర్శిని మాట్లాడుతూ ఆడపిల్లకు ఆర్థిక స్వాతంత్రం ముఖ్యం ఆర్థిక స్పందన ఉంటే వాళ్ళు చాలా కాన్ఫిడెంట్ గా ఉండగలుగుతారు కాబట్టి ఆర్థిక సంవత్సరం ఉండాలి అని అంటే వాళ్ళు బాగా చదువుకుని వాళ్ళ కాళ్ళ మీద నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, సునీత, నీలిమ ,నిర్మల ,శ్యామల ,మాదిగల రాజమణి ,రాజ్యలక్ష్మి మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వేద న్యూస్, కాసిపేట :**



కాసిపేట మండలంలోని మల్కపల్లి గ్రామంలో మంగళవారం బెల్లంపల్లి రైతుల ఉత్పత్తిదారుల కంపెనీ (ఎఫ్ పీ ఓ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ సునీల్ దేశ్ పాండే మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డి,ల సుస్థిర వ్యవసాయ కేంద్రం ఏరియా కోఆర్డినేటర్ రాజేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ సునీల్ దేశ్ పాండే మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం రైతులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా ప్రభుత్వం నుండి మంచి ధరలు పొందే అవకాశం కల్పిస్తుంది అని అన్నారు. రైతుల ధాన్యం రైతుల సంస్థ ద్వారా కొనటం సంతోషంగా ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎఫ్పీఓ చైర్మన్ ఎంబడి కిషన్ మాట్లాడుతూ కంపెనీ రైతుల సంక్షేమం కోసం నాబార్డ్ వారి సహకారంతో 500 మంది రైతుల భాగస్వామ్యంతో 2019 సంవత్సరంలో ఏర్పడిందని అందులో భాగంగానే రైతుల ఉపయోగం కోసం ఈ వరి కొనుగోలు కేంద్రం మా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్పీఓలు రైతుల ఆదాయం పెంచడంలో కీలక పాత్ర పోషిస్థాయని అందరూ సభ్యత్వం పొందాలి అన్నారు. మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు రైతులకు సకాలంలో అందేలా మా శాఖ కృషి చేస్తుంది అన్నారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు ప్రయోజనం పొందాలని కోరుకుంటున్నాము అని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కళావతి బక్కన్న, సీఈఓ కుమార్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి



**వేద న్యూస్,వేములవాడ:**

మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద 8871 ఎస్ హెచ్ జీలకు రూ.8 కోట్ల 12 లక్షల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు 8871 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.8 కోట్ల 12 లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్ హెచ్ జీ లకు రూ. 7 కోట్ల 40 లక్షలు, రెండో విడతలో 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.

**ఇందిరమ్మ ఇండ్లకు రూ. 100 కోట్ల చెల్లింపులు**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటిదాకా రూ. 100 కోట్ల 10 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వెల్లడించారు. మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా మహిళలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ నెల నుంచి జిల్లాలోని 1 లక్షా 94 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 3 వేల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చేస్తున్నామని వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ కింద 200 యూనిట్ల అందిస్తుండగా, జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 20 లక్షల 59 వేల 816 బిల్లులు జారీ చేసి, రూ. 84 కోట్ల 80 లక్షల బిల్లులు మాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన రెండవ రోజు నుండే రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు మహాలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో 3 కోట్ల 42 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేయగా 131 కోట్ల 83 లక్షల రూపాయలు మహిళలకు ఆదా అయిందని విప్ వెల్లడించారు.వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ పనులు మొదలు పెట్టామని, జిల్లాలో దాదాపు రూ. 700 కోట్లకు పైగా నిధులతో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు శంకుస్థాపన చేశారని వెల్లడించారు. మూలవాగు పై బ్రిడ్జి, ఆలయం నుంచి రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భీమేశ్వర ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయిస్తున్నామని విప్ పేర్కొన్నారు.

**మహిళల ఆర్థిక ప్రగతితో..**

మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, ఇప్పటిదాకా 112 మందికి రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, ఐదుగురికి రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెంది ఉన్నత స్థానాలకు ఎదగాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, చైర్మెన్ రాములు నాయక్, తిరుపతి, రాజు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ స్పీడ్, యాక్సిడెండ్లకు చెక్

**వేద న్యూస్,శాయంపేట:**




ఇటీవల శాయంపేట మండల పరిధిలోని కొత్తగట్టు సింగారం క్రాస్ రోడ్డు సమీపంలో రోడ్డు ప్రమాదాలు జరిగాయి . ప్రమాదాల నివారణకు పోలీసులు విన్నూతనంగా పరకాల ఏ సిపి సతీష్ బాబు చొరవ తీసుకొని రోడ్డు ప్రమాదాలు నివారించడానికి మంగళ వారం రోజున రాత్రి సమయంలో (చీకటి లో) కూడా కన్పించే విదంగా 3డీ రేడియంతో చేపించిన స్టీకర్లు (బోర్డింగ్స్, కటౌట్స్) కొత్తగట్టు సింగారం గ్రామ క్రాస్ రోడ్డు సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి సతీష్ బాబు తో పాటు, శాయంపేట సి.ఐ. పి రంజిత్ రావు , శాయంపేట ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు.

వేద న్యూస్

బుధవారం, నవంబర్ 26, 2025

# రాజన్న ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్

**వేద న్యూస్,వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు వేములవాడ ఆర్టీసీ డిపో సమీపంలోని నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వ విప్ ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆరా తీశారు. మొత్తం రూ. 5 కోట్ల 61 లక్షల వ్యయంతో 144 ఇండ్లు నిర్మిస్తున్నామని అధికారులు తెలిపారు. అక్కడి నుంచి నేరుగా మూలవాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులను, వేములవాడ ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బస్ స్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు. భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కళ్యాణకట్ట, క్యూ లైన్లు పరిశీలించి, ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు విప్, ఇంచార్జి కలెక్టర్ సూచనలు చేశారు.

**భీమేశ్వర ఆలయంలో పూజలు**



భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విప్, ఇంచార్జి కలెక్టర్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ ను ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వాదం అందజేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం

**- ఎమ్మెల్యే సత్యం**



**వేద న్యూస్, రామడుగు:**

గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మంగళ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీ ఎం ఆర్ ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కుల తో పాటు ఇందిరమ్మ చీరలు లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మహిళలలకు ఉచిత బస్ ప్రయాణం గృహాలకు ఉచిత కరెంట్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండే అమలు చేస్తున్నామని ఇందిరమ్మ గృహాలు అర్హులను గుర్తించి ఇస్తున్నామన్నారు. తెలంగాణ వచ్చాక పది సంవత్సరాలుగా అధికారం లో ఉన్న కేసి ఆర్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వ లేదన్నారు. కేసి అర్ చీర పేరిట ఇచ్చిన చీరలు పొలాల వద్ద రైతులకు వరి నారు తీసుక పోవడానికి తప్ప దేనికి ఉపయోగపడ లేదని ఈ సందర్భంగా ఆయన ఎద్దేవా చేశారు.వారి హాయంలో ఏ పథకాలు ఐతే ఇచ్చారో వాటిని మా ప్రభుత్వం లో కూడా అమలు చేస్తున్నామన్నారు. కొందరు తాగు బోతులు ఏవో మాట్లాడుతూ మిమ్ములను తప్పు దోవ పట్టిస్తారని వారి మాటలు విశ్వాస నీయం కానీ వన్నారు.ఎంపిడిఓ రాజేశ్వరి, తహశీల్దార్ రాజేశ్వరి, కొక్కెర కుంట సింగిల్ విండో చైర్మెన్ ఒంటెల మురళి కృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మరవేని తిరుమల, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు తది తరులు పాల్గొన్నారు.

# జీవో 46పై భగ్గుమన్న కేయూ బీసీ విద్యార్థి జేఏసీ

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దగ్ధం కార్యక్రమం బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆరేగంటి నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో దగ్ధం చేసిన తదనంతరం నాగరాజు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా దొంగ వైఖరి వహించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుకట్ట వేస్తున్నాయని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని అసెంబ్లీలో చట్టం చేసి పార్లమెంటు పంపించి గవర్నర్లకు రాష్ట్రపతికి పంపించినమనీ చెబుతూనే మరి స్థానిక సంస్థలు ఎన్నికలకు పోవడం అనేది విడ్డూరంగా ఉందన్నారు. బీసీల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని చెప్పి బీసీల ఓట్లు కొల్లగొట్టుకొని అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా బీసీలకు ధర్మబద్ధంగా రావలసినటువంటి 42 శాతం రిజర్వేషన్లపై డిసెంబర్ ఒకటి నుంచి జరిగేటటువంటి శీతాకాల సమావేశంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అఖిలపక్షాన్ని తీసుకొని పెద్ద ఎత్తున ఢిల్లీ పాలకుల పైన పోరు చేయాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తోక ముడిచి బీసీల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తున్నారు. బీసీలకు 2019 సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 18 శాతం నుండి 22 శాతం వరకు బీసీ రిజర్వేషన్లు అమలు జరిగితే ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో 16శాతం నుండి 20 శాతం వరకే రిజర్వేషన్లను కేటాయించాలని, అనేక డివిజన్లలో , మండలాలలో బీసీలకు ఒక్కటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని, మండలాల వారీగా చూస్తే ఒక మండలంలో గత ఎన్నికలలో కంటే కనీసం రెండు మూడు గ్రామాల బీసీ కోటాను తగ్గించారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ బీసీలను రాజకీయంగా అణగ దొక్కే ప్రయత్నం చేస్తున్నారని త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రంలోని అధికారులు ఎలాంటి శాస్త్రీయత లేకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రిజర్వేషన్లు కేటాయింపులు చేశారని అధికారులు చేసిన తప్పిదాల




మూలంగా బీసీలకు గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల కంటే ప్రస్తుతం జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. బీసీ సమాజం గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకులను, బిజెపి పార్టీ నాయకులకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సమాజం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు పోరాటం చేయాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరగాలంటే పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల పైన చర్చ జరిగి రాజ్యాంగ సవరణ జరిగితేనే బీసీల కల సహకారం అవుతుందని బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అందుబాటులోకి వస్తాయన్నారు అందుకు బీసీల సత్తా ఏందో దమ్మెందో ధైర్యం ఏందో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చూపించాలని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో అర శాతం లేని వాళ్ళకి 10 శాతం రిజర్వేషన్ ఇవ్వచ్చు కానీ, 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం ఇవ్వడానికి కాకమ్మ కథలు చెప్పుకుంటూ వస్తా ఉన్నారని ఇక మీ మాయమాటలు నమ్మి ఈ రెండు పార్టీలను కూడా బీసీ సమాజం నమ్మకూడదని బీసీ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు అన్వేష్, రవితేజ,సుధీర్ ,రాజశేఖర్, రాజేష్,అనిల్, రవి, గణేష్,నితిన్, సాయి వరుణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షులు మహ్మద్ అయూబ్‌కు ఘన సన్మానం



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడిగా నియమితులైన మహ్మద్ అయూబ్ గౌరవార్థం ఒక ఘన స్వాగత సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం తవక్కుల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మరియు స్థానిక కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు మహ్మద్ అబ్దుల్ జబ్బార్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ జబ్బార్, మహ్మద్ మఖ్దూం అహ్మద్, మహ్మద్ చంద్ పాషా, హుస్సేన్ అలీ బేగ్, మహ్మద్ మహబూబ్, మహ్మద్ అష్ఫాక్, సురేష్ సర్, మహ్మద్ సాహర్, షేక్ సాదిక్, మహ్మద్ తాహిర్ తదితర స్థానిక నేతలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. మహ్మద్ అయూబ్‌కు పూల దండలు, బొకేలు అందజేసి ఆయన నియామకంపై ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన ప్రసంగంలో తవక్కుల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ జబ్బార్ మాట్లాడుతూ, "మహ్మద్ అయూబ్ ఒక సూత్రనిష్ఠ, ధైర్యవంతమైన, ఆలోచనా సిద్ధాంతాలున్న కాంగ్రెస్ నాయకుడు. కఠిన పరిస్థితులలో కూడా పార్టీ జెండాను ఎగురవేశారు," అన్నారు. ఆయన జిల్లా మైనార్టీల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా ముస్లింల సమస్యల పరిష్కారం కోసం కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అలాగే, "డీసీసీ అధ్యక్షుడిగా మహ్మద్ అయూబ్ నియామకం, ప్రజా సమస్యల పరిష్కారం మరియు పార్టీ బలపర్చడంలో కొత్త దశ ప్రారంభిస్తుంది," అని తెలిపారు. జబ్బార్ తవక్కుల్ వెల్ఫేర్ ట్రస్ట్ మరియు స్థానిక కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఆయూబ్ నాయకత్వంలో వరంగల్‌ను బలమైన రాజకీయ, సామాజిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని చెప్పారు. మహ్మద్ మఖ్దూం అహ్మద్ మాట్లాడుతూ, మహ్మద్ అయూబ్ సాదాసీదా జీవనశైలితో, అందరితో కలిసిమెలిసి ఉండే నాయకుడని, ప్రతి వర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సేవ చేయడానికి సిద్ధంగా ఉంటారని అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**వేద న్యూస్, కాసిపేట:**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో మంగళ వారం 1,76, 500 రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజ మౌళి, జనార్ధన్ రెడ్డి, గోలేటి స్వామి, దుర్గం ప్రవీణ్, చిలుకయ్య, పౌలు, షారూఖ్, అక్కిపల్లి రాజేష్, రేషవేని బాపు, కాటిక శంకరయ్య తదితరులు ఓ పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి

**వేద న్యూస్,ఇల్లంతకుంట,**



రైతులు ఆయిల్ పామ్ పంట సాగు పై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. బోయినపల్లి తహసీల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతిలో భాగంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ఆరా తీశారు. అనంతరం స్తంభం పల్లి, అనంతపల్లి, కోరెం, తడగొండ, బోయినపల్లి, కొదురుపాక, మాన్వాడ, ఇల్లంతకుంట మండలం పొత్తూర్, గాలిపెల్లి, ముస్కానిపేట, అనంతారం, పెద్దలింగాపూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, నిర్వాహకులకు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దానితో ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. సమీపంలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో

# కుటుంబ నియంత్రణ శిబిరం

**వేద న్యూస్,వేములవాడ:**





కుటుంబ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరము జరిగినది. ఇందులో మొత్తంగా 31 మంది మగవారికి కుటుంబ నియంత్రణ కోతకుట్లులేని ఆపరేషన్ లు జరిగినవి. ఈ శిబిరంలో వేములవాడ, బోయినపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన ప్రజలు ఆపరేషన్లు చేయించుకున్నారు.ఇట్టి శిబిరంలో డాక్టర్లు పెంచలయ్య, రమేష్, సంపత్ కుమార్ మరియు దివ్యాలు పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన మండల వైద్యులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలకు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందనలు తెలియజేశారు.

## టేక్మాల్ ఎస్సైగా బాధ్యతలు

# స్వీకరించిన అరవింద్ కుమార్

**వేద న్యూస్, టేక్మాల్ :**




మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా హెచ్. అరవింద్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం తదితర వాటి పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండి ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికల కోసమే చీరల పంపిణీ..!

**వేద న్యూస్, టేక్మాల్ :**



సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం మహిళలకు చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లోని చీరలు పంపిణీ చేస్తున్నారని,పట్టణ ప్రాంతాలలో ఎన్నికలు లేనందున ఈ ప్రాంతాల్లో మహిళలకు మొండి చేయి చూపుతున్నారని అన్నారు.ప్రస్తుతము ఏ పండుగలు లేవని కేవలం పంచాయతీ ఎన్నికల ఓట్ల కోసం ప్రజల ను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలలో అనేకం అమలు చేయకుండా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. మహిళల మీద గౌరవం ఉంటే గతంలో హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2500 చెల్లించాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అనేక నెలలుగా గ్యాస్ సబ్సిడీ కూడా రావడం లేదన్నారు. పేదిటీ ఆడపిల్ల కు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తులం బంగారం ఇస్తామన్నమాట ఏమాయే. ఈ విషయం కాంగ్రెస్ ప్రభుత్వం నోరు ఎత్తడం లేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేయడం సరికాదన్నారు. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మరని ప్రభుత్వం పై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

# ప్రపంచకప్ పూర్తి షెడ్యూల్ ఇదే..!

## - ఫిబ్రవరి 15న దాయాదుల పోరు.. మార్చి 8న ఫైనల్..

**వేద న్యూస్ డెస్క్:**

క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న పురుషుల పొట్టి ప్రపంచకప్ పూర్తి షెడ్యూల్ వచ్చేసింది. ఇప్పటికే ఇరుదేశాల్లో వేదికలు ఖరారు చేసిన అంతర్జాతీయ క్రికెట్ మండలి మంగళవారం మ్యాచ్ వివరాలను వెల్లడించింది. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ షురూ కానుండగా.. అదే రోజు రాత్రి 7 గంటలకు ముంబైలో భారత్, అమెరికా తలపడనున్నాయి.పొట్టి ప్రపంచకప్ తొలిపోరు కో-హోస్ట్ శ్రీలంకలోని కొలంబోలో జరుగనుంది. ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్, నెదర్లాండ్స్ ఢీకొంటాయి. ఆరోజు సాయంత్రం 7 గంటలకు డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ముంబై వేదికగా పసికూన అమెరికాతో తలపడనుంది. సెమఫైనల్స్‌కు ముంబై, కోల్‌కతా వేదిక కానున్నాయి. అహ్మదాబాద్‌లో మార్చి 8న ఫైనల్ నిర్వహిస్తారు. దాయాదులు టీమిండియా, పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 15 శ్రీలంకలో జరుగునుంది. ఒకవేళ పాక్ ఫైనల్ చేరితే అహ్మదాబాద్ బదులు కొలంబోలోనే టైటిల్ పోరు నిర్వహిస్తారు.ప్రపంచకప్ పోటీలకు అర్హత సాధించిన 20 జట్లను గ్రూప్‌లుగా విభించింది ఐసీసీ. ఒక్కదాంట్లో ఐదు చొప్పున నాలుగు గ్రూప్‌లను చేసింది. ఆతిథ్య దేశమైన టీమిండియా గ్రూప్‌లో పాకిస్థాన్ మాత్రమే పెద్ద జట్టు. కానీ, శ్రీలంక గ్రూప్‌లో ఆస్ట్రేలియా ఉండడంతో ఆ జట్టుకు కఠిన సవాల్ ఎదురవ్వనుంది. ఇక గ్రూప్ 3లో ఇంగ్లండ్, వెస్టిండీస్.. గ్రూప్ 4లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ వంటి టెస్టు క్రికెట్ ఆడే జట్లు ఉన్నాయి.

గ్రూప్ -1 : భారత్, పాకిస్థాన్, నెదర్లాండ్స్, నమీబియా, యూఎస్ఏ.
గ్రూప్ -2 : శ్రీలంక, ఆస్ట్రేలియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఒమన్.
గ్రూప్ -3 : ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, నేపాల్, ఇటలీ.
గ్రూప్ -4 : దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, అఫ్గనిస్థాన్, యూఏఈ, కెనడా.

లీగ్ దశ మ్యాచ్ తేదీలు.. వేదిక.. సమయం వివరాలు

ఫిబ్రవరి 7 - పాకిస్థాన్ - నెదర్లాండ్స్ - కొలంబో, ఉదయం 11:00 గంటలకు
ఫిబ్రవరి 7 - వెస్టిండీస్ - బంగ్లాదేశ్ - కోల్‌కతా, మధ్యాహ్నం 3:00 గంటలకు
ఫిబ్రవరి 7 - భారత్ - యూఎస్ఏ - ముంబై , రాత్రి 7:00 గంటలకు
ఫిబ్రవరి 8 - ఇంగ్లండ్ - నేపాల్ - ముంబై, రాత్రి 7:00 గంటలకు
ఫిబ్రవరి 8 - శ్రీలంక - ఐర్లాండ్ - కొలంబో, రాత్రి 7:00 గంటలకు
ఫిబ్రవరి 9 - బంగ్లాదేశ్ - ఇటలీ - కోల్‌కతా, ఉదయం 11:00 గంటలకు
ఫిబ్రవరి 9 - జింబాబ్వే - ఒమన్ - కొలంబో, మధ్యాహ్నం 3:00 గంటలకు
ఫిబ్రవరి 10 - పాకిస్థాన్ - యూఎస్ఏ - కొలంబో, రాత్రి 7:00 గంటలకు




ఫిబ్రవరి 11 - ఆస్ట్రేలియా - ఐర్లాండ్ - కొలంబో, మధ్యాహ్నం 3:00 గంటలకు
ఫిబ్రవరి 11 - ఇంగ్లండ్ - వెస్టిండీస్ - ముంబై, రాత్రి 7:00 గంటలకు
ఫిబ్రవరి 12 - శ్రీలంక - ఒమన్ - క్యాండీ, ఉదయం 11:00 గంటలకు
ఫిబ్రవరి 12 - భారత్ - నమీబియా - ఢిల్లీ, రాత్రి 7:00 గంటలకు
ఫిబ్రవరి 13 - ఆస్ట్రేలియా - జింబాబ్వే - కొలంబో, ఉదయం 11:00 గంటలకు
ఫిబ్రవరి 13 - యూఎస్ఏ - నెదర్లాండ్స్ - చెన్నై, రాత్రి 7:00 గంటలకు
ఫిబ్రవరి 14 - ఐర్లాండ్ - ఒమన్ - కొలంబో, ఉదయం 11:00 గంటలకు
ఫిబ్రవరి 14 - ఇంగ్లండ్ - బంగ్లాదేశ్ - కోల్‌కతా, మధ్యాహ్నం 3:00 గంటలకు
ఫిబ్రవరి 15 - వెస్టిండీస్ - నేపాల్ - ముంబై, ఉదయం 11:00 గంటలకు
ఫిబ్రవరి 15 - యూఎస్ఏ - నమీబియా - చెన్నై, మధ్యాహ్నం 3:00 గంటలకు
ఫిబ్రవరి 15 - భారత్ - పాకిస్థాన్ - కొలంబో, రాత్రి 7:00 గంటలకు
ఫిబ్రవరి 16 - ఇంగ్లండ్ - ఇటలీ - కోల్‌కతా, మధ్యాహ్నం 3:00 గంటలకు
ఫిబ్రవరి 16 - ఆస్ట్రేలియా - శ్రీలంక - క్యాండీ, రాత్రి 7:00 గంటలకు
ఫిబ్రవరి 17 - బంగ్లాదేశ్ - నేపాల్ - ముంబై, రాత్రి 7:00 గంటలకు
ఫిబ్రవరి 18 - పాకిస్థాన్ - నమీబియా - కొలంబో, మధ్యాహ్నం 3:00 గంటలకు
ఫిబ్రవరి 18 - భారత్ - నెదర్లాండ్స్ - అహ్మదాబాద్, రాత్రి 7:00 గంటలకు
ఫిబ్రవరి 19 - వెస్టిండీస్ - ఇటలీ - కోల్‌కతా, ఉదయం 11:00 గంటలకు
ఫిబ్రవరి 19 - శ్రీలంక - జింబాబ్వే - కొలంబో మధ్యాహ్నం 3:00 గంటలకు
ఫిబ్రవరి 20 - ఆస్ట్రేలియా - ఒమన్ - క్యాండీ, రాత్రి 7:00 గంటలకు

# భారీ లక్ష్యంతో నిలిచిన టెస్టు..
# విఫలమైన ఓపెనర్లు



**వేద న్యూస్ డెస్క్:**

గువాహటి వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో భారత జట్టు సమిష్టి వైఫల్యంతో తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంది. తొలి రెండు రోజులు నుంచి ఆధిక్యం సాధించిన దక్షిణాఫ్రికా, నాలుగో రోజుకే మ్యాచ్‌పై పూర్తిస్థాయి పట్టు సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో 289 పరుగుల లీడ్ తీసుకున్న సఫారీ జట్టు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 260 పరుగులు చేసిన వెంటనే ఇన్నింగ్స్‌ను ముగించింది. దీంతో భారత్ ముందుకు 549 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఈ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన రెండో ఇన్నింగ్స్‌లోనైనా బాధ్యతగా ఆడాల్సిన ఓపెనర్లు మళ్లీ విఫలమయ్యారు. యశస్వీ జైస్వాల్ 13 పరుగులు చేయగా, కేఎల్ రాహుల్ 6 పరుగులకే వెనుదిరిగారు. వారిని వరుసగా మార్కో జాన్సెన్, హార్మర్ ఔట్ చేయడంతో భారత్ 21 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది.నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా రెండు వికెట్ల నష్టానికి 27 పరుగులు చేసింది. క్రీజులో నైట్‌వాచ్‌మన్‌గా కుల్దీప్ యాదవ్ 4 పరుగులతో, సాయి సుదర్శన్ 2 పరుగులతో నిలిచారు. ఇంకా భారత్ విజయానికి 522 పరుగులు అవసరం కాగా, చేతిలో ఎనిమిది వికెట్లు మాత్రమే ఉన్నాయి. కనీసం డ్రా దిశగా సాగాలన్నా రోజంతా వికెట్లు కోల్పోకుండా ఆడాల్సిన పరిస్థితి నెలకొంది.ఇక దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో ట్రిస్టన్ స్టబ్స్ 94, టోనీ డి జోర్జి 49 పరుగులతో జట్టుకు భారీ బలం చేకూర్చారు. వీరి నాలుగో వికెట్ భాగస్వామ్యం సఫారీల ఆధిక్యాన్ని 450 పరుగులు దాటించింది. ఆలస్యం అయిపోయింది. అనంతరం 260 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను ముగించారు.

# విశ్వ విజేత రోహిత్‌కు అరుదైన గౌరవం..

## - 2026 వరల్డ్ కప్ ప్రచారకర్తగా ఎంపిక

**వేద న్యూస్ డెస్క్:**




భారత క్రికెట్‌లో సూపర్ స్టార్, విశ్వ విజేత, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు మరో అరుదైన గౌరవం దక్కింది. టీమిండియాకు 2024 టీ20 వరల్డ్ కప్‌ను అందించి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్ మ్యాన్‌ను ఐసీసీ ప్రత్యేక అంబాసిడర్‌గా నియమించింది. వచ్చే ఏడాది భారత్ - శ్రీలంక వేదికగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026 కోసం రోహిత్‌ను అధికారిక ప్రచారకర్తగా ఎంపిక చేసినట్లు ఐసీసీ ఛైర్మన్ జైషా ప్రకటించారు. మంగళవారం వరల్డ్ కప్ పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసిన ఐసీసీ%ౌ% అదే కార్యక్రమంలో రోహిత్ శర్మ పేరు ప్రకటించింది. టోర్నీ ప్రమోషన్స్, ముఖ్య కార్యక్రమాలు, ప్రత్యేక ప్రచార వీడియోలు, గ్లోబల్ ప్రచార యాత్రల్లో రోహిత్ ముందుండనున్నాడు. జైషా మాట్లాడుతూ, "భారత్ - శ్రీలంక సంయుక్త ఆతిథ్యంలో జరగనున్న ఈ మెగా టోర్నీకి రోహిత్ కన్నా మంచి ప్రతినిధి మరొకరు ఉండరని మనస్ఫూర్తిగా భావిస్తున్నాను. తొమ్మిది సీజన్లు టీ20 వరల్డ్ కప్‌లలో పాల్గొన్న అతని అనుభవం, 2024లో ట్రోఫీని భారత్‌కు అందించిన నాయకత్వం రోహిత్‌ను ఈ పాత్రకు అర్హుడిని చేశాయి" అని తెలిపారు. అరంగేట్రం నుంచి 'అంబాసిడర్' వరకూ రోహిత్ ప్రయాణం రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ రంగంలో అడుగుపెట్టింది 2007లో. అదే ఏడాది ధోనీ సారథ్యంలో భారత్ తొలిసారి టీ20 వరల్డ్ కప్ గెలిచింది. సూపర్ 8లో దక్షిణాఫ్రికాపై అజేయ హాఫ్ సెంచరీ, ఫైనల్లో పాకిస్థాన్‌పై కీలక ఇన్నింగ్స్‌తో రోహిత్ తొలి వరల్డ్ కప్‌నే గుర్తుండిపోయేలా మార్చాడు.2024లో తన కెప్టెన్సీలో భారత్‌కి రెండో ట్రోఫీ అందించి బార్బడోస్‌లో భావోద్వేగంగా టీ20లకు వీడ్కోలు పలికాడు. కెరీర్‌లో 4,231 పరుగులు, 140.89 స్ట్రైక్‌రేట్‌తో టీ20ల్లో రోహిత్ ప్రత్యేక ముద్ర వేశాడు.

# ఇండస్ట్రీలో కొత్త ట్రెండ్..

## - వారాణాసి స్ట్రాటజీని ఎన్టీఆర్ - నీల్ కూడా ఫాలో అవుతున్నారా?

**వేద న్యూస్ డెస్క్:**

రాజమౌళి - మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారాణాసి ప్రాజెక్ట్‌తో భారతీయ సినీ ప్రచారానికి సరికొత్త దారి తెరచింది. సినిమా పేరు, కాన్సెప్ట్‌ను చిన్న పోస్టర్ లేదా సోషల్ మీడియా పోస్టులతో కాకుండా, భారీ వేదికపై గ్రాండ్ ఈవెంట్ రూపంలో ప్రకటించడంతో దేశవ్యాప్తంగా భారీ చర్చ మొదలైంది. పాత్రలు, కథ, థీమ్‌ను ఒకేసారి ప్రేక్షకులకు పరిచయం చేసేలా ఏర్పాటు చేసిన ఆ కార్యక్రమం సినీ ప్రమోషన్‌కు కొత్త నిర్వచనం ఇచ్చిందని విశ్లేషకులు అంటున్నారు. ఇది దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా హాలీవుడ్ మీడియా దృష్టిని ఆకర్షించి, ప్రపంచ స్థాయిలో చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అదే తరహా స్ట్రాటజీని ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రానికి అనుసరించేందుకు ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నెట్టింట జోరందుకుంది. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉందని ప్రచారం జరుగుతు న్నప్పటికీ, అది ఇంకా ఖరారు కాలేదని నిర్మాత రవి శంకర్ స్పష్టం చేశారు. డ్రాగన్ కేవలం ఒక ఆప్షన్ మాత్రమేనని, అధికారికంగా శీర్షిక ఇంకా నిర్ణయించలేదని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కిస్తున్నామని, ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతారం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ఆయన వివరించారు. వారాణాసి మాదిరిగానే ఈ చిత్రానికి కూడా టైటిల్, ఫస్ట్ గ్లింప్స్‌ను పెద్ద స్థాయి ఈవెంట్ ద్వారా విడుదల చేయాలనే ఆలోచనలో యూనిట్ ఉన్నట్లు సమాచారం. ఇలా చేస్తే సినిమా మీద ఆసక్తి దేశం మొత్తం మాత్రమే కాకుండా విదేశాల్లోనూ విస్తరిస్తుందని, తక్కువ సమయంలోనే భారీ బజ్ సృష్టించవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అంతేకాదు, సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకెళ్లే అవకాశం కూడా ఈ గ్రాండ్ ఈవెంట్ మోడల్ ద్వారా కలుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వారాణాసి టైటిల్ రివీల్ తర్వాత పరిశ్రమలో 'టైటిల్ ఈవెంట్' అనే కొత్త దిశ మొదలైందని అంటున్నారు. ఇప్పుడు అదే బాటలో ఎన్టీఆర్ - నీల్ చిత్రం కూడా అడుగులు వేస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. హాలీవుడ్ స్థాయి ప్రచారం, విదేశీ మీడియా అటెన్షన్, గ్లోబల్ ఆడియన్స్ చేరుకోవడం వంటి లాభాల దృష్ట్యా ఈ కొత్త విధానం భవిష్యత్తులో మరిన్ని పెద్ద ప్రాజెక్ట్స్‌కు ట్రెండ్‌గా మారే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి.




# సింగర్‌గా మారేందుకు
# నవీన్ పోలిశెట్టి కష్టాలు..


## - 'అనగనగా ఒక రాజు' తొలి పాటకు లాంచ్ ఫిక్స్

**వేద న్యూస్ డెస్క్:**




కామెడీ వినోదంగా రూపుదిద్దుకుంటున్న 'అనగనగా ఒక రాజు' చిత్రంతో నవీన్ పోలిశెట్టి తొలిసారిగా గాయకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇప్పటికే ఈ విషయంపై అభిమానుల్లో ఆసక్తి పెరిగిపోగా, తాజాగా చిత్రబృందం అధికారికంగా కీలక ప్రకటన చేసింది. నవీన్ స్వయంగా పాడిన 'భీమవరం బాల్మా' పాటను నవంబర్ 27న విడు దల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పాట కోసం నవీన్ తీసుకున్న శ్రమను చూపిస్తూ సరదా టచ్‌తో రూపొందించిన ఓ వీడియోను కూడా మేకర్స్ విడుదల చేశారు. గాయకుడిగా మారేందుకు ఆయన పడుతున్న కష్టాలు, రిహార్సల్స్‌లో చేసిన సరదా మోమెంట్స్ అన్నీ కలిసి ఆకట్టుకునేలా ఈ వీడియోను రూపొందిం చారు. ఈ క్లిప్ ప్రస్తుతం సామాజిక మాధ్యమా ల్లో విపరీతంగా వైరల్ అవుతోంది.మారి దర్శ కత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్ టైన్మెంట్స్ నిర్మిస్తోంది. మీనాక్షి చౌదరి కథానా యికగా నటిస్తుండగా, సంగీతం మిక్కీ జే మేయర్ అందిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 14న ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయాల ని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఇక ఇటీవల విడుదల చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియోకు కూడా మంచి . రాజుగారి పెళ్లి అంటూ వినోదాత్మక డైలాగ్స్, నవీన్ ప్రత్యేక హాస్య శైలి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'అనగనగా ఒక రాజు'పై అంచనాలు మరింత పెరిగిపోయాయి.

# హీరో - విలన్ రెండో రూపంలో విజయ్ సేతుపతి




**వేద న్యూస్ డెస్క్:**

తెలుగు - తమిళ చిత్ర పరిశ్రమలో నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మక్కళ్ సెల్వన్ విజయ్ సేతుపతి మరోసారి విభిన్న పాత్రతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఒక వైపు హీరోగా ప్రేక్షకులను అలరించగా, మరోవైపు విలన్‌గా తెరపై రగడ పుట్టించే క్రేజీ లైనప్‌తో ప్రస్తుతం చర్చనీయాంశంగా నిలుస్తున్నాడు. ఇదే నేపథ్యంలో శింబు నటిస్తున్న 'అరసన్' చిత్రంపై కొత్త వెలుగులు పడ్డాయి. వెట్రిమారన్ దర్శకత్వంలో, కలైపులి ఎస్ థాను నిర్మాణంలో రూపొందుతున్న ఈ భారీ చిత్రంలో విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా నటిస్తున్నట్టు ఇప్పటి వరకు వినిపించిన సమాచారాన్ని మేకర్స్ తాజాగా అధికారికంగా ప్రకటించారు. ఎంతోకాలంగా వాయిదా పడుతున్న అరసన్ షూటింగ్ ఈ వారాంతం నుంచే మొదలుకానుండటం చిత్రబృందం ధృవీకరించింది. తెలుగులో ఈ చిత్రాన్ని 'సామ్రాజ్యం' పేరుతో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. శింబు వరుసగా భారీ చిత్రాలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తుండగా, ఈ సినిమాలో అతనితో విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా తలపడబోతుండటం అభిమానుల్లో ఉత్సాహం రేపుతోంది. ఈ ద్వంద్వం తెరపై ఎలా మెరుస్తుందన్న ఆసక్తి పెరుగుతోంది. చిత్రంలోని నాయిక ఎవరనేది మాత్రం ఇంకా రహస్యంగానే ఉంచారు. సమంత పేరు ఎక్కువగా వినిపిస్తున్నప్పటికీ, బృందం నుంచి అధికారిక సమాధానం రాలేదు. ఇప్పటికే విడుదలైన అరసన్ ప్రోమో చిత్రంపై మరింత ఆసక్తి పెంచింది. ఒక కేసులో అరెస్టై, తాను నిర్దోషినని మీడియా ముందు వివరిస్తున్న శింబు పాత్ర పరిచయంతో మొదలైన ఆ దృశ్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మూడు హత్యల కేసులో నిందితుడిగా నిలిచిన అతనిపై జడ్జి ప్రశ్నించినప్పుడు చూపే భావోద్వేగం, ఆ తర్వాత బయటపడే తెలుగులో ఈ చిత్రాన్ని 'సామ్రాజ్యం' పేరుతో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. శింబు వరుసగా భారీ చిత్రాలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తుండగా, ఈ సినిమాలో అతనితో విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా తలపడబోతుండటం అభిమానుల్లో ఉత్సాహం రేపుతోంది. ఈ ద్వంద్వం తెరపై ఎలా మెరుస్తుందన్న ఆసక్తి పెరుగుతోంది. చిత్రంలోని నాయిక ఎవరనేది మాత్రం ఇంకా రహస్యంగానే ఉంచారు. సమంత పేరు ఎక్కువగా వినిపిస్తున్నప్పటికీ, బృందం నుంచి అధికారిక సమాధానం రాలేదు. ఇప్పటికే విడుదలైన అరసన్ ప్రోమో చిత్రంపై మరింత ఆసక్తి పెంచింది. ఒక కేసులో అరెస్టై, తాను నిర్దోషినని మీడియా ముందు వివరిస్తున్న ఆ తర్వాత బయటపడే అసలు ట్విస్ట్ కథపై ఇంకా మిస్టరీని పెంచింది.అసలు ట్విస్ట్ కథపై ఇంకా మిస్టరీని పెంచింది. మొత్తంగా హీరోగానూ, విలన్‌గానూ రెండింటిలోనూ తనదైన ముద్ర వేసుకుంటూ విజయ్ సేతుపతి మరోసారి ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అభిమానులు మాత్రం శింబు సేతుపతి పోరాటం ఎలాంటి అదిరే సన్నివేశాలతో రాబోతుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.